మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

క్రీడల అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

మత్స్య, యువజన క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి

ఊట్కూర్, నవంబరు 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, యువజన క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయికి చేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మినీ స్టేడియం కోసం గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి మంత్రి పరిశీలన చేపట్టారు. స్థానిక పోలీస్ క్వార్టర్స్ సమీపంలోని మూడు ఎకరాల స్థలాన్ని పరిశీలించి, అవసరమైతే అదనపు స్థలాన్ని కూడా గుర్తించాలంటూ అధికారులకు సూచించారు. మినీ స్టేడియం నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభం కావాలని ఆయన ఆదేశించారు. కాగా, ఆ స్థలం అన్యాక్రాంతం అవుతోందని బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకురాగా, దానిపై తక్షణ చర్యలు తీసుకుని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచంద్ర నాయక్, తహసీల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, సర్వేయర్ జయశంకర్, ఎంపీఓ శ్రీనివాసరావు, పీఆర్ఈఈ అజయ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం నిర్మాణానికి పరిశీలన చేస్తున్న మంత్రి, కలెక్టర్

అలవి వలలను స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

అలవి వలలు పట్టివేత

దాడులు చేసిన మత్స్యశాఖ రెవెన్యూ,పోలీసులు

గద్వాల టౌన్ నవంబర్ 13, ప్రభాతవార్త : గత కొన్ని నెలల నుండి కృష్ణా నదిలో అక్రమంగా అలవివల్లల వేట కొనసాగుతున్నడంతో విషయం తెలుసుకున్న మాత్స్య శాఖ, రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులు ముక్కమ్మడిగా దాడులు చేసి ఆలవి వలన పట్టుకున్నారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో పక్క సమాచారంతో కృష్ణానదిలో అలి గోలలు పడుతున్నారని తెలుసుకొని బుధవారం రోజు అధికారులు చేఎలు పడుతున్న ప్రదేశానికి వెళ్లి అలవివలలను, చేపలను పడుతున్న వైజాగ్ వారిని అరెస్టు చేసి అలంపూర్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. గత కొన్ని నెలల నుండి అలవి వలలతో పడుతున్న చేపల సమాచారాన్ని జిల్లా పోలీస్ రెవెన్యూ అధికారులకు కొంతమంది సమాచారం ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. అలివి వలలు పట్టడానికి గుంది మల్ల గ్రామంలో కొంతమంది సహకరిస్తున్నారని సమాచారం అందుకున్న అధికారులు పక్కగా ప్రణాళికలతో కృష్ణ నదిలో దాడులు చేసి అలవి వలలను పట్టుకోవడం జరిగింది. ఈ దాడులలో మత్స్య శాఖ అధికారి సెకిలాబాను, తాసిల్దార్ మంజుల,ఎస్సై వెంకట్ స్వామి, పోలీస్ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలును పరిశీలిస్తున్న కలెక్టర్

సజావుగా పత్తి కొనుగోళ్లు జరగాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణ పేట, నవంబరు 13 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లాలో పత్తి కొనుగోళ్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. పేట మండలం లింగంపల్లి సమీపంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌లోని సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని పరిశీలించి మౌలిక వసతులను తనిఖీ చేశారు. కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తి అమ్మకానికి వచ్చిన రైతుతో కలెక్టర్ మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని ప్రతిరోజూ వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రంలోని కొలత పరికరాలు డంపింగ్ స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి, సీసీఐ అధికారులు, మిల్ యజమాని రైతులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ బ్యాంకులో రూ.3.91 కోట్ల మోసం

ఐదుగురు అరెస్టు

ఊట్కూర్, నవంబరు 13 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా ఊట్కూర్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఐ బ్యాంకులో భారీ స్థాయి ఆర్థిక మోసం వెలుగుచూసింది. 2016 నుండి 2019 మధ్య నకిలీ పట్టా పాస్ పుస్తకాలను సృష్టించి, బ్యాంకు అధికారులు మరియు మధ్యవర్తులు కలిసి సుమారు రూ. 3.91 కోట్ల మేర ప్రజలను మోసం చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ కేసులో బ్యాంక్ మేనేజర్ ఎస్.ఆర్. నాగరాజు, క్యాషియర్ మంత రనేష్, పూడూరు సత్యనారాయణ, మలీ పటేల్ సోమిరెడ్డి, జి. కుర్మిరెడ్డి అనే ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మక్తల్ సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ, ఈ మోసం బ్యాంకు అధికారుల సహకారంతో జరిగిన పెద్ద స్థాయి ఆర్థిక నేరం, దర్యాప్తు కొనసాగుతోంది. ఇంకా మరికొంత మందిపై ఆధారాలు సేకరిస్తున్నాం" అని తెలిపారు. ఆర్థిక లావాదేవీలలో జాగ్రత్తగా ఉండాలని, ఎవరి నమ్మకంతోనైనా డబ్బులు ఇవ్వకూడదని ప్రజలకు ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

నోటీసులు లేవు..

అనుమతి లేదు

భవనం కూల్చివేత దృశ్యం

సహాయక చర్యలు చేపడుతున్న దృశ్యం

- భద్రతా చర్యలు లేకుండానే భవనం కూల్చివేత
- గోడ కూలి ఇద్దరు కూలీల దుర్మరణం
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘటన
- బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే యెన్నం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 13, ప్రభాతవార్త : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత తోట వద్ద ప్రమాదవశాత్తు ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పాతతోట ప్రాంతంలో పురాతన భవనం ఒకటి తొలగించే ప్రయత్నంలో జరిగిన ప్రమాదం వలన ఒక్కసారిగా భవనం నేలమట్టం అయింది. ఈక్రమంలో భవనం క్రింద పనిచేసే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిథిలాల కింద చిక్కుకొని అక్కడికక్కడే మరణించారు. ప్రమాదానికి ప్రధానంగా భవన యజమాని లక్ష్మణ్ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండానే పాత భవనాన్ని తొలగించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తున్నది. అక్కడే పని చేస్తున్న రాజు అనే గుమాస్తా చెప్పిన వివరాల ప్రకారం.. ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిథిలాల కింద ఉండిపోయారు. పాత భవనం ఓనర్ లక్ష్మణ్ భద్రతా చర్యలు తీసుకొని ఉంటే ప్రాణనష్టం జరిగేది కాదని స్థానికుల అభిప్రాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే మున్సిపల్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించేందుకు ప్రయత్నాలు చేసినా ఎలాంటి ఫలితం దక్కలేదు. దురదృష్టవశాత్తు ఇద్దరు భవన నిర్మాణకార్మికులు అక్కడికక్కడే మరణించారు.ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి చేరుకుని, సంఘటన జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓనర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,బాధితులకు న్యాయం చేస్తామని పునరుద్ఘాటించారు. మృతులకు ప్రభుత్వం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

నుంచి రావాల్సిన పరిహారం వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. పాత భవనాలు తొలగించాలంటే ముందుగా నోటీసులు జారీ చేసి, భద్రతా చర్యలు తీసుకొని తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆయన ఆదేశించారు. నగరంలోని ప్రజలు కూడా టెక్నికల్ గైడెన్స్ తీసుకుని, పాత భవనాలను తొలగించి కొత్త భవనాలను నిర్మించుకోవాలని, ఆయన ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే గారితో పాటు టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కలెక్టర్ పరిశీలన..

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గురువారం పాత బస్టాండ్ వద్ద పాత తోట మొండి గేరీ కూర గాయల మార్కెట్ సమీపంలో పురాతన భవనం రిపేర్ పనులు చేస్తూ గోడ కూలి ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు మృతిచెందారు. విషయం తెలుసుకున్న తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంఘటన స్థలంను పరిశీలించి సహాయక చర్యలపై అధికాగులకు ఆదేశాలు జారీ చేసి మున్సిపల్ కమిషనర్ ను పర్యవేక్షించాలని ఆదేశించారు.పోలీస్, నగర పాలక సంస్థ,అగ్నిమాపక శాఖలు సంఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టి శిథిలాల నుండి ఇద్దరి మృత దేహాలు వెలికి తీశారు. అదనపు ఎస్.పి.రత్నం, డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు,జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సాంతింటి కల

సాకారం

- ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల ఆకాంక్ష

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 13,ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో కృషి చేస్తోందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది నిరాశ్రయ కుటుంబాలకు సురక్షిత గృహాలు లభిస్తున్నాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరైన లబ్ధిదారురాలు మల్లమ్మ కొత్తఇంటి గృహప్రవేశం కార్యక్రమం గురువారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం నిర్వహించి, వేపూరి కవిత కుటుంబాన్ని ఆశీర్వదించి, నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఇల్లు కేవలం గోడలు, పైకప్పు మాత్రమే కాదు, అది ఒక కుటుంబానికి గౌరవం, భద్రత, స్వాభిమానం కూడా అని ఆయన అన్నారు. ప్రతి అర్హుడికి సొంతింటి కల నిజం చేయడమే తమ లక్ష్యం," అని తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా సుస్థిర అడుగులు వేస్తోందని. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, , రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పిస్తూ సమగ్ర అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం కవిత కుటుంబం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, వేముల కృష్ణయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, నవనీత, యాదిరెడ్డి, రామకృష్ణ, సత్తిరెడ్డి, స్వరూప రెడ్డి, అంజిలయ్య, వాసు, మాసయ్య తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ధాన్యం కేటాయించాలంటే అగ్రిమెంట్ తప్పనిసరి

- మిల్లు కెపాసిటీ బట్టి 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి
- 81 మిల్లులకు మాత్రమే ఖరీఫ్ సీజన్ కేటాయింపు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి, నవంబరు 13 ప్రభాతవార్త : రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే బ్యాంక్ గ్యారంటీతో పాటు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్ చేయని రైస్ మిల్లుకు ధాన్యం కేటాయించే ప్రసక్తే లేదు రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే 10 శాతం బ్యాంకు గ్యారంటీ తో పాటు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఖరాఖండిగా తేల్చి చెప్పారు. గురువారం సాయంత్రం ఐడిఓసిలోని ఎన్ఐసి హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయల వరి ధాన్యం మిల్లులకు అడ్వాన్సుగా ఇస్తుందని అలాంటప్పుడు మిల్లర్లు ప్రతిగా కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని మిల్లర్లను నిలదీశారు. వనపర్తి జిల్లాలో 172 రా రైస్ మిల్లులు, 9 పారబైల్డ్ రైస్ మిల్లులు ఉంటే వాటిలో కేవలం 81 రైస్ మిల్లులకు మాత్రమే ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటి వరకు 35 రైస్ మిల్లులు కొంత వరకు బ్యాంకు గ్యారంటీ ఇచ్చారని అయితే ఇచ్చిన గ్యారంటీకి తగ్గ వడ్లు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. అందువల్ల 5, 10 లక్షలు కాకుండా మిల్లు కెపాసిటీ బట్టి 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు. అనుమతి పొందిన 81 మిల్లులలో 21 మిల్లులు గతంలో డిఫాల్ట్ అయినవి ఉన్నాయని కానీ రబీ సీజన్ లో 100 శాతం సియంఆర్ అప్పగించినందున వారు 25 శాతం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులు త్వరగా బ్యాంకు గ్యారెంటీ, అగ్రిమెంట్ ఇచ్చి వడ్లు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న సియంఆర్ ధాన్యం త్వరగా అప్పగించాలని మిల్లర్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్య నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డియం సివిల్ సప్లై జగన్మోహన్, అసిస్టెంట్ లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మిల్లర్లు పాల్గొన్నారు.

సందర్శించి.. విద్యార్థులతో ముచ్చటించి..

- ట్రిపుల్ ఐటిని తనిఖీ చేసిన కలెక్టర్
- వసతులు, సౌకర్యాలపై ఆరా..
- విద్యార్థులతో ముఖాముఖి

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 13,ప్రభాతవార్త : జిల్లాకు తలమానికంలా రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐ.టి) నిలువనుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం ఉదయం కలెక్టర్ స్వయంగా ట్రిపుల్ ఐటీని సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ చదివే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను గురించి, భోజన వసతి, విద్యా బోధన, ప్లే గ్రౌండ్, కల్చరల్ యాక్టివిటీస్ గురించి అడిగి తెలుసుకున్నారు. మెస్ లో వంటగదికి వెళ్లి వంటకాలను సైతం పరీక్షించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ప్రతీరోజు విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను కనుక్కున్నారు. ఆ తరువాత తరగతి గదులను సందర్శించారు. విద్యార్థుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ యేడాది ట్రిపుల్ ఐటీలో చేరిన విద్యార్థుల్లో ఎంతమంది ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చింది, వారిలో ఎంతమంది తెలుగు మీడియం బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చిన విషయాన్ని తెలుసుకున్నారు. ఈ ప్రథమ బ్యాచ్ బాగా చదివితే తరువాత వచ్చే బ్యాచ్ లకు ఆదర్శంగా ఉంటుందన్నారు. ఆ తదనంతరం విద్యార్థులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. మొబైల్ ఫోన్ల వల్ల కలిగే దుష్ప్రయోజనాలను గురించి వివరించారు. సమయం విలువను గుర్తు చేస్తూ ప్రణాళిక బద్ధంగా చదవాలని, లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధించారు. వీలైనంత త్వరలోనే స్పోర్ట్స్ క్లబ్, కల్చరల్ క్లబ్ లను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ గారికి సూచించారు. మంచిపుస్తకాలు, మ ప్రోత్సాహాన్నిచ్చే సినిమాల పేర్లు చెబుతానన్నారు. వాటిని ప్రొజెక్టర్ ద్వారా పిల్లలకు ప్రదర్శించాలని కలెక్టర్ కోరారు. ప్లే గ్రౌండ్ శుభ్రం కొరకు మున్సిపల్ అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత : కలెక్టర్

గద్వాల టౌన్ నవంబర్ 13, ప్రభాతవార్త: బాల్య వివాహాలు చట్టవిరుద్ధం అని , వివాహాల సమాచారం తెలిస్తే వెంటనే 1098 / 100 / 112 కు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు.గురువారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిపిటీ ద్వారా కార్యక్రమంపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాల వివాహ ముక్త భారత్"100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో,సమన్వయపూర్వకంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం 2025 నవంబర్ 1 నుండి 2026 జనవరి 26 వరకు సాగనుందని తెలిపారు.బాల వివాహం అనేది కేవలం చట్ట విరుద్ధ చర్య మాత్రమే కాదు,అది ఒక బాలిక జీవితాన్ని,ఆరోగ్యాన్ని, విద్యను, భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సామాజిక సమస్యని తెలిపారు.ప్రతి గ్రామాన్ని బాల వివాహ ముక్త గ్రామం"గా తీర్చిదిద్దే దిశగా పనిచేయాలన్నారు.చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ అధికారులు ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తమ పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.బాల్య వివాహ సమాచారం అందిన వెంటనే జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్

బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

కమిటీ,తహసీల్దార్,పోలీసులు సమన్వయంతో ఘటనాస్థలానికి వెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.బాల్య వివాహం సంఘటనలు గమనించిన వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. పాఠశాలల్లో బాల్య వివాహ నిషేధ చట్టం,దాని ప్రకారం 2 సంవత్సరాల జైలుశిక్ష లేదా ఒక లక్ష జరిమానా విధించబడుతుందనే విషయంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని డిఈఓ కు ఆదేశించారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు గ్రామంలో వివాహ ఆలోచన వచ్చిన వెంటనే 1098 కు సమాచారం అందించాలన్నారు. బాల్య వివాహం తర్వాత కళ్యాణ లక్ష్మి కోసం వయసు సర్టిఫికేట్ తప్పుగా ఇచ్చిన మెడికల్ ఆఫీసర్‌పై కేసు నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. ధార్మిక నేతలు,వివాహ నిర్వాహకులు,కేటరర్లు, బ్యాండ్ బాజా నిర్వాహకులు,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు వంటి వర్గాలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు వాల్ పెయింటింగ్స్, పోస్టర్లు,ర్యాలీలు, బహిరంగ సభలు,స్కూల్ కార్యకలాపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాత వివాహాలకు అర్హులని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులను, ఎన్జియోలు, స్థానిక నాయకులను ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని కోరారు. జోగులాంబ గద్వాల్ జిల్లా రాష్ట్రంలో బాల వివాహాల నిర్మూలనలో ఆదర్శంగా నిలవాలని, మనందరం కలసి పని చేస్తే,బాల వివాహ ముక్త భారత్ లక్ష్యం తప్పక సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.శంకర్,ఆర్డీఓ అలివేలు,జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి,జిల్లా వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్ మై,జిల్లా సంక్షేమ అధికారి సునంద,అన్ని మండలాల తహసీల్దార్లు, సీడీపీవోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అండర్ 17 పోటీలో మహబూబ్‌నగర్ బాలికల విభాగం తృతీయ స్థానం కైవసం

ఉప్పునుంతల, నవంబర్ 13 ప్రభాతవార్త : ఈనెల 9 నుంచి 11 వరకు భద్రాది కొత్తగూడెం జిల్లా మనుగూరు ఏడు ఊర్ల బయ్యారంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ కబడ్డీ అండర్ 17 బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లా తృతీయ స్థానం కైవాసం చేస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూర్ పీడీ రమేష్ వివరించారు. ఈ పోటీలో వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నందిని, బాలుర విభాగంలో రాము తృతీయ స్థానం పొందారు. నందినికి మోడల్ సర్టిఫికెట్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ కబడ్డీ అండర్ 17లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు రవి శేఖర్, జంగయ్య, సురేందర్, వెంకటయ్య, రాజేందర్, తయ్యబ్ అలీ, చంద్రశేఖర్, జ్యోతి, గ్రామస్తులు, యువజన సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాహుల్, ఎమ్మెల్యే చేతుల మీదుగా షీల్డ్ అందుకున్న మహబూబ్‌నగర్ జిల్లా క్రీడాకారులు

నేడు నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

గద్వాల టౌన్ , నవంబర్ 13, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా జిల్లా ఉపాధికల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి 2:00 గంటల వరకు ఐ డి ఓ సి లోని ఎఫ్ 30/1 కలెక్టరేట్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి, విద్యార్హత ఎస్ఎస్సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ కలిగి ఉండాలని అన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం కర్నూలు, గద్వాల, ఐజ లోని పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ , ఎస్ బి ఐ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక కోరారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

ఉప్పునుంతల, నవంబరు 13 ప్రభాతవార్త : మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, విద్యార్థుల సంఖ్య పెంపుపై ఉపాధ్యాయులచే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు పాట్ బిలను మండల విద్యా శాఖ అధికారి చంద్రశేఖర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం జక్క రామస్వామి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, వసంత కుమార్, కమల, శ్యామల, గోపి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కేజీ బీవీ పాఠశాల తనిఖీ మండల కేంద్రమైన ఉప్పునుంతల కట్ట బండ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన పట్ల ఆరా తీశారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న వంటకాలను ఆయన పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు.

తాడురు పాఠశాలలో ఎంఈఓ చంద్ర శేఖర్ చేతుల మీదుగా ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ

సైబర్ నేరగాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

శాంతి భద్రతలు లోపించకుండా చూడాలి : జిల్లా ఎస్పీ

ఉప్పునుంతల, నవంబరు 13 ప్రభాతవార్త : సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, శాంతిభద్రతలు లోపించకుండా చూడాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ప్రధానంగా రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల పలు సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలు, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహన చోదకులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆహ్లాద కరమైన వాతావరణంలో పోలీస్ స్టేషన్ ఉండడం మంచిదని, పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదులను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన వారిలో ఎస్పీతోపాటు అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు, ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే

దేవరకద్ర, నవంబరు 13 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం, గోపన్ పల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గృహ అవసరాలతో బాధపడుతున్న పేద ప్రజలను గుర్తించి, వారి కలల గృహ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు తమ సొంత గృహ కలను నిజం చేసుకునే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, కుమ్మరి బుచ్చన్న, వరుణ్ కుమార్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

సన్న రేషన్ బియ్యం పంపిణీలో డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్

ఇటిక్యాల 13 నవంబర్, ప్రభాతవార్త: దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు చౌకధర దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసి ఆడుకుంటున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సిరాజ్ అన్నారు. మానవపాడుమండ్ల లోని కొర్విపాడు గ్రామంలోని రేషన్ డీలర్ సస్పెండ్ కావడంతో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ చొరవతో గ్రామ ప్రజలకు నెలవారి రేషన్ బియ్యం పంపిణీ చేయకపోవడంతో తాత్కాలిక డీలర్ తో రేషన్ దుకాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలుచేస్తున్నారని ఇందిరమ్మ రాజ్యంలో సోనియా, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అదేవిధంగా కార్డుదారులకు చౌకధర దుక్కాణంలో ప్రభుత్వం పంపింణి చేసిన సంచులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ రెడ్డి రుక్మత్. దౌల్. వళి రసీదు. రవి శేఖర్. మధు.కటిక రవి. భీమన్న. ఉషన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చౌక ధర దుకాణంలో కార్డుదారులకు బియ్యం. సంచుల ను పంపిణీ చేసిన జిల్లా కార్యదర్శి మహమ్మద్ సిరాజ్

రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

ఉప్పునుంతల,నవంబరు 13 ప్రభాతవార్త : రైతులు తాము పాటించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద నే విక్రయించి మద్దతు ధర పొందాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. గురువారం ఇందిరా క్రాంతి పథం (ఐకెపి) మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ క్వింటాలుకు రూ.500లు బోనస్ కల్పించిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మహిళలకు అన్ని రంగాల్లో ముందుండాలని భావనతో ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సోలార్ సౌకర్యం, పెట్రోల్ బంకు, ఇందిరా క్యాంటీన్, ఐకెపి కేంద్రాల ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు లాంటి పథకాలను అమలు చేసి మహిళలను కోటీశ్వరులను చేయడమే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. మహిళలకు, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు లాంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి, దాసర్లపల్లి మాజీ సర్పంచ్ బొదసపల్లి రమేష్ రెడ్డి, బొజ్జ అమరేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, ఐకెపి ఎపిఎం బాలచందర్, సిసిలు శ్రీనివాస్, భాస్కర్, స్థానికులు భాస్కర్, గోపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరి పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

ఇటిక్యాల నవంబర్ 13, ప్రభాతవార్త : 44వ నంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ముందస్తుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా మండల పరిధిలోని కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణ, రికార్డులు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫార్మ్ టర్న్ ఔట్ తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 44వ నెంబర్ జాతీయ రహదారి పై ప్రమాదాలు నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి, రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నిద్రించే డ్రైవర్లకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే రోడ్ సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పనిచేయాలని ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి, ప్రతి కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని, సైబర్ నేరాల నివారణకు కమ్యూనిటీ పోలిసింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్‌పై సంతృప్తి వ్యక్తం చేసి ఎస్పీ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. అంతేకాక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న వాహనాలను ఎస్పీ పరిశీలించారు. ఈ తనిఖీలో అదనపు ఎస్పీ కె.శంకర్, డీఎస్పీ మొగిలయ్య, సీఐ రవిబాబు పాల్గొన్నారు..

రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వివక్షత చూపుతుంది

జోగులాంబ గద్వాల జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు రమేష్

గద్వాల టౌన్ , నవంబర్13 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై వివక్షత చూపుతుందని వెంటనే వాటిని ఉపసంహరించుకొని ఉపాధ్యాయులకు సరైన న్యాయం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు రమేష్ అన్నారు. బుధవారం రోజు యుటిఎఫ్ సభ్యత్వంలో భాగంగా మానవపాడు మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వివక్షత చూపుతూ ఉందని చాలా రకాలైనటువంటి సమస్యలు రోజురోజుకీ పెరుగుతూ పాత సమస్య లు పాత సమస్యలగానే ఉంటూ కొత్త సమస్యలుగా తీసుకొస్తున్నారు అని అన్నారు.దీన్ని టీఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పి ఆయన తెలియజేయడం జరిగింది. అలాగే పక్క రాష్ట్రంలో హెల్త్ కార్డ్స్ చెల్లుబాటు అయ్యే విధంగా టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తూ ఉందని పిఆర్సి కూడా వెంటనే అమల్లోకి తేవాలని పెండింగ్ డి ఏ.లన్నిటిని వీలైనంత త్వరగా చెల్లించే విధంగా టీఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని వర్క్ అడ్జస్ట్మెంట్ కింద తీసుకొచ్చిన జీవో నెంబర్ 25ని సవరించి మీడియం వైజ్ గా తీసుకొని ఉపాధ్యాయులని సర్దుబాటు చేయాలని చెప్పి ప్రధానంగా డిమాండ్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బీసన్న, సురేష్, అలాగే సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేష్,మోలాలి,ఆనందం,వెంకటస్వామి,నరసింహ, మద్దిలేటి,రమేష్ బాబు, తదితరులు పాల్గొనడం జరిగింది.

సభ్యత్వం తీసుకుంటున్న టీ.ఎస్. యు.టి ఎఫ్. నాయకులు

దాసర్ల పల్లిలో ఇసుక క్వారీ వరకు వేసిన రోడ్డు పరీశీలన

ఉప్పునుంతల, నవంబరు 13 ప్రభాతవార్త : మండలంలోని దాసర్ల పల్లి గ్రామాన్ని అనుసరించి ప్రవహిస్తున్న దుందుభి వాగు నుంచి ఇసుకను తోడేయడానికి ఇసుక క్వారీ వరకు వేసిన రోడ్డు మార్గాన్ని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ గురువారం పరిశీలించారు. దుందుభి వాగు నుంచి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు, రైతులు ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనుమతులు లేకుండా ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి అనుమతుల పేరిట ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. దుందుభి వాగులో యంత్రాలను (ఇటాచీ) పెట్టకూడదని ఇక్కడి నుంచి యంత్రాలు తొలగించాలని స్థానిక అధికారులకు హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి యంత్రాలతో ఇసుకను తోడేయకుండా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం దుందుభి వాగులో తోడడానికి సిద్ధంగా ఉన్న యంత్రాలను అక్కడి నుంచి పంపించి ఆ మార్గం గుండా అక్రమ ఇసుక జరగకుండా రోడ్డుకు అడ్డంగా జెసిపి యంత్రంతో గోతులు తీశారు.దుందుభి వాగు పరిశీలించిన వారిలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ తో పాటు మండల తహసీల్దార్ సునీత, మామిళ్ళపల్లి గ్రామపంచాయతీ ఆఫీసర్ రాము, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాసర్లపల్లిలో ఇసుక క్వారీ వరకు వేసిన రోడ్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అమరేందర్

భవిత కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

నవాబుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని కారుకొండ గ్రామంలోని పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, భవిత సెంటర్ ఇన్చార్జ్ సీఎంవో సుధాకర్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. కారుకొండ పాఠశాలలో కొనసాగుతున్న భవిత కేంద్రాన్ని ఎల్బి కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సందర్శించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఉద్దేశించిన ఈ పాఠశాలలో అన్ని చోట్ల నాణ్యతతో కూడిన బోధన జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిత కేంద్రాల నిర్మాణాలు, మరమ్మతుల కోసం అవసరమైన మేరకు అదనపు నిధులను కూడా సమకూరుస్తామని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అన్నారు. అనంతరం కలెక్టర్ అంగన్‌వాడి, పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు ముఖ గుర్తింపు విధానంలో అమలు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్ఆర్ఎస్ విధానంలోనే హాజరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే, వాటిని పరిష్కరించుకుంటూ ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిలోనే అటెండెన్స్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఎంపీపీ ఎస్, జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల హెచ్ఎంలను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులచే ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కిచెన్, హెర్బల్ గార్డెన్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సీఈఓ సుధాకర్ రెడ్డి, మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్, ఎంఈఓ నాగ్యనాయక్, హౌసింగ్ డివైఈఈ వెంకట్ రెడ్డి, ఏఈ జుమ్యనాయక్, ఈడబ్ల్యూ ఐడిసి, అధికారులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

గుర్తు తెలియని యువకుడి దారుణ హత్య

పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగులు

నవాబుపేట, నవంబరు 13 ప్రభాతవార్త : గుర్తుతెలియని యువకుని పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన ఘటన మండల పరిధిలోని ఎనుమనుగండ్లలో చోటు చేసుకుంది. యువకుని వయసు దాదాపు 18 నుండి 25 మధ్య వయస్సు ఉండొచ్చు. వివరాల్లోకి వెళితే ఏనుమనుగండ్ల గేటు సమీపంలో గల గాండ్ల శివకుమార్ వ్యవసాయ పొలం సమీపంలో ఓ గుర్తు తెలియని యువకుడ్ని పెట్రోల్ పోసి నిప్పట్టించి హత్య చేశారు. యువకుని శరీరం గుర్తుపట్టలేనంతగా కాలిపోయింది. కుడి చేతికి హిందూ దేవుళ్ళ దారాలు సగం కాలిపోయి ఉన్నాయి. యువకుడు ఎరుపు రంగులో ఉన్నాడు. కాళ్ళ చెప్పు ఆకుపచ్చ కలర్ 7 నంబరు ఉంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున లేదా అంతకంటే ముందు ఈ హత్య జరిగి ఉండొచ్చని, మద్యం సీసాలు పక్కనే పడి ఉండటంతో పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని అన్నారు. సంఘటన స్థలంలో మద్యం సీసాలు, చెప్పులు అనుమానాస్పదంగా కనిపించాయి. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు నవాబ్ పేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు. జిల్లా పోలీసు అధికారులకు సమాచారం అందించగా డాగ్ స్క్వాడ్ టీంతో వివరాలు సేకరిస్తున్నారు. తదుపరి చర్యలు చేపడతామని పోలీసు అధికారులు తెలిపారు.

పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగులు

కలెక్టర్‌ను కలిసిన జిల్లా వైద్య అధికారి

గద్వాల టౌన్,నవంబర్ 13, ప్రభాతవార్త: డాక్టర్.జె.సంధ్యా కిరణమై గద్వాల జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అది. కారిగా పదవీ బాధ్యతలు చేపట్టి నందున జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారినిని అభినందిస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాను అన్ని పారామీటర్స్‌లో ముందు ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య అధికారికి సూచించారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి

దేవరకద్ర,నవంబరు13 ప్రభాతవార్త:దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు కురుమూర్తి స్వామి బ్రహ్మోత్స వాల్లో పాల్గొని స్వామివారిని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనస భ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు. శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంబడి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, సామ్యల్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

బాలానగర్ ఎస్సై లెనిన్

ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్న దృశ్యం

బాలానగర్, నవంబరు 13 ప్రభాతవార్త: బాలానగర్ మండలంలోని మాచారం వాగులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను ఎస్ఐ లెనిన్, రెవెన్యూ అధికారులు కలిసి సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తరలిస్తామని ఎస్సై తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

బీసీ హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

దేవరకద్ర,నవంబరు 13 ప్రభాతవార్త: కొకుంట్ల మండలం పేరూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పేరూరు పరిధిలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు డా నవాజ్ రుగ్మతలకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు సాధారణ పరీక్షలు నిర్వహించి రుగ్మతల మందులను పంపిణీ చేసి, పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. అందులో భాగంగా 30 మంది విద్యార్థులకు రుగ్మతల మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రాజన్న, సత్తెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మమ్మ, మల్లేశ్వరి, హెచ్‌డబ్ల్యూ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇక మక్తల్ లోనే డిగ్రీ పరీక్షలు

తీరనున్న డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలు

మక్తల్ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త : మక్తల్ ప్రాంత డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలకు మంత్రి వాకిటి శ్రీహరి చెక్ పెట్టారు. ఏండ్ల తరబడి డిగ్రీ పరీక్షలు రాసేందుకు మక్తల్ విద్యార్థులతో పాటు చుట్టుపక్కల కృష్ణ ,మా

అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

పెండింగ్ పనుల పురోగతిపై అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్

గద్వాల టౌన్ నవంబర్13, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న వివిధ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్థిక సంఘం నిధులతో ఆయా కేంద్రాల్లో మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తదితర పనులు సకాలంలో పూర్తి కాకపోవడానికి కారణాలేంటని అడిగారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి డిసెంబర్ 15 లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న పలు అంగన్వాడీ కేంద్రాల భవనాలు కూడా ఫిబ్రవరిలోగా పూర్తి కావాలన్నారు. జిల్లాలోని 69 అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో కూరగాయల సాగుకు పోషణ్ వాటికల నిర్మాణ పనులు కూడా ఈనెల చివరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్దేశిత గడువులోగా కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆయా మండలాల్లో చేపట్టిన పనులను సంబంధిత ఇంజనీర్లు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, జిల్లా సంక్షేమ అధికారిని సునంద, విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రెడ్డి, పలువురు డిప్యూటీ ఈఈ లు, ఏఈఈ లు, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే ఇసుక రవాణా అనుమతులు ఇవ్వాలి

● నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

నారాయణ పేట, నవంబరు13 ప్రభాతవార్త: జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో మాత్రమే నిబంధనలకు అనుగుణంగా ఇసుక రవాణా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ డిఎల్ఎస్సి సమావేశంలో ఆమె సంబంధితశాఖల నివేదికలను సమీక్షించారు. మాగనూర్ మండలం గజరాన్ దొడ్డి గ్రామానికి చెందిన రైతు భూమిలోని ఇసుక తొలగింపుకు అనుమతి ఇవ్వాలని అధికారులు సూచించగా కలెక్టర్ అంగీకారం తెలిపారు.టీజీఎండీసి ద్వారా ఇసుకరవాణా జరగాలని వాహనాలకు జిపిఎస్ ప్రాంతాలకు సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో అక్రమ రవాణా జరిగితే అనుమతులు రద్దు చేస్తానని ఆమె హెచ్చరించారు. ఇసుకను జిల్లాలో ప్రభుత్వ నిర్మాణ పనులకు వినియోగించాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీను, మైనింగ్ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ఉప్పునుంతల, నవంబరు 13 ప్రభాతవార్త : వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లాలోని ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదుల పట్ల ముఖ్యంగా డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని, ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంచే విధంగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ సూచించారు. స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల వివరాలను తెలుసుకుని, వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ తమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. నేర నిరోధక చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చురుకుగా ముందుకు రావాలని ఆదేశించారు.తనిఖీ సమయంలో స్టేషన్ పరిశుభ్రత,రికార్డులనిర్వహణ, సిబ్బంది క్రమ శిక్షణ పట్లసంతృప్తి వ్యక్తం చేసినజిల్లా ఎస్పీ,ఉప్పునుంతల ఎస్సై వెంకట్, సిబ్బందిని ప్రశంసించారు.ప్రజలభద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను వార్డు అధికారులు పూర్తి చేయించాలి

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శశిధర్

ఆత్మకూర్ నవంబర్13,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను మున్సిపాలిటీ కేంద్రాల్లో గల వార్డు అధికారులు తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం రోజు పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ పర్యటిస్తూ ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు వెచ్చించి విడతల వారీగా లబ్ధిదారులకు నేరుగా తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి లబ్ధిదారుడు వీలైన తొందరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీ కేంద్రాల్లో గలవార్డు అధికారులు ఆయావార్డులలో విస్తృతంగా పర్యటిస్తూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించడంలో పూర్తి బాధ్యత తీసుకోవాలని ఇంటి నిర్మాణాలను పూర్తిచేసే చర్యల్లో భాగంగా లబ్ధిదారులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పట్టణంలోని 10 వార్డులలో దాదాపు 350 కి పైబడి ఇంటి నిర్మాణాలు ప్రారంభ దశలో ఉన్న నేపథ్యంలో తక్షణమే పూర్తి చేసేందుకు అవసరమైన మేర ఇసుక సరఫరా చేసేందుకు సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.మున్సిపల్ కమిషనర్ వెంబడి మున్సిపల్ సిబ్బంది వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ఉద్యమాలు ఆపలేరు

నారాయణ పేట, నవంబరు 13 ప్రభాతవార్త: నారాయణ పేట జిల్లా అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని ఐసిడిఎస్ సంస్థను సంస్థాగతం చేసి అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి. వెంకట్రామిరెడ్డి, కార్యదర్శిబాల్‌రాం విమర్శించారు. పేటకోర్టుకు హాజరైన వారు మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులు కార్మికులపై నిరంకుశంగా వ్యవహరించిందని తెలిపారు. 2023లో కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేసినందుకు అప్పటి ప్రభుత్వం కేసులు పెట్టిందని గుర్తు చేశారు. ఈ కేసుల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పుంజనూర్ ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శులు జోషి, గోవిందరాజ్, అంగన్‌వాడీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మోహన్, నరహరి తదితరులు ఉన్నారని తెలిపారు.అక్రమ కేసులతో ఉద్యమాలను అణచివేయడం సాధ్యం కాదని హెచ్చరించారు.

రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులే ముద్దు

దేవరకద్ర, నవంబరు 13 ప్రభాతవార్త: రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులే ముద్దు అని వ్యవసాయ శాస్త్రవేత్త కల్యాణి అన్నారు. గురువారం దేవరకద్ర మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలోవ్యవసాయ పొలాలను తెలంగాణ రైతు విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్త కల్యాణి బృందం వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకం వలన వచ్చే నష్టాలను రైతులకు వివరించారు. అదేవిధంగా సేంద్రియ విరువులు వాడుకంలో వచ్చే లాభాలను రైతులకు సంపూర్ణంగా అవగాహన కల్పించారు. రైతులు పండించే పంటలకు ముందుగానే తమ పొలాలను పరీక్షలు నిర్వహించుకోవాలని రైతులకు సూచించారు. రైతులు భూమిలో వేసే పంటను ఎప్పటికప్పుడు పంట మార్పిడి చేసుకోవాలని రైతులకు శాస్త్రవేత్తల బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

దృష్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● జిల్లాలోని డయాబెటిస్ రోగులకు అందరికి రెటినోపతి స్క్రీనింగ్ నిర్వహించాలి ● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వనపర్తి, నవంబరు 13 ప్రభాతవార్త: జిల్లాలో మిషన్ మధుమేహ "దృష్టి"కార్యక్రమంలో భాగంగా డయాబెటిస్ రోగులందరికీ రెటినోపతి స్క్రీనింగ్ చేసి, వందరోజుల మిషన్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నవంబర్ 14వ తేదీ నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించ తలపెట్టిన"దృష్టి" కార్యక్రమంపై వైద్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిషన్ మధుమేహ కార్యక్రమం గతంలో విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో19560 మందికి డయాబెటిస్ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారిలో 5 నుండి 10 శాతం మందికి కంటి చూపు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, అటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి జాగ్రత్త పడేందుకు రెటినోపతి స్క్రీనింగ్ ఉపయోగపడుతుందని తెలిపారు.అందులో భాగంగానే జిల్లాలో ఉన్న డయాబెటిస్ రోగులందరికీరెటినోపతి స్క్రీనింగ్ చేసేందుకు సంకల్పించామన్నారు. 100 రోజులపాటు "దృష్టి " పేరుతో డయాబెటిస్ ఉన్న వారందరికీ రెటినోపతి స్క్రీనింగ్ నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. నవంబర్ 14వ తేదిన వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ యుపిహెచ్సిలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ రెటినోపతి స్క్రీనింగ్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్సీల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి ఆయా పిహెచ్‌సిల వైద్యాధికారులు తమ పరిధిలో రెటినోపతి స్క్రీనింగ్ సమాచారాన్ని డయాబెటిస్ రోగులకు తెలియజేసి స్క్రీనింగ్ జరిగేనాడు వారందరినీ శిబిరానికి తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ వంద రోజుల మిషన్లో ఏ ఒక్క డయాబెటిస్ రోగి మిస్ కాకుండా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్‌నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్వో సాయినాథ్‌రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ రామచంద్రరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వైద్య అధికారులు

పెండింగ్‌లో ఉన్న భూ సర్వే ప్రక్రియలను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

వనపర్తి, నవంబరు 13 ప్రభాతవార్త: జిల్లాలో చేపడుతున్న వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసర్వే ప్రక్రియలను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గణప సముద్రంరిజర్వాయర్ కోసంభూసేకరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న 197 ఎకరాలకు సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే ఈ నెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా అవార్డు పూర్తయిన 28 ఎకరాలకు పరిహారం చెల్లించే ప్రక్రియ పూర్తి చేయాలని, అదే విధంగా ఇంకా పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు సర్వే ఈ నెల చివరిలోపు పూర్తి చేయాలన్నారు. సవాయిగూడెం గ్రామంలో ఖాన్‌చెరువు ద్వారా పంటలకు సాగునీరు అందించేందుకు కాలువ నిర్మాణం కోసం అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చిన వెంటనే రెండు నెలల్లో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కేశంపేట, దత్తాయిపల్లి, సవాయిగూడెం గ్రామాల పరిధిలో సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. బుద్దారం రిజర్వాయర్‌కు సంబంధించి 97 ఎకరాల పీఎన్ ఈ నెలాఖరుకు పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్వే ఏడి బాలకృష్ణ, ఇతర రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు అభినందనీయం

● అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

లింగాలలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న అచ్చంపేట ఎమ్మెల్యే

లింగాల, నవంబరు 13 ప్రభాతవార్త: ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ కోరారు. లింగాల మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అధినేత జలంధర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు.అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజక వర్గంలోని ఆయా మండలాల ప్రజలు ఈ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.లింగాల మండల ప్రజలు ఏలాంటి కంటి చూపుతో బాధపడకుండా ఉచిత కంటి శస్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేసినందుకు అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ అధినేతలు అండపల్లి జలంధర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 50 సంవత్సరాల వయస్సుగల వారు కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఉచిత కంటి వైద్య శస్ర చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత కంటి శస్ర చికిత్స శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దగ్గరి చూపు, దూరపుచూపు, తలనొప్పి, మెడనొప్పులు, మోతి బిందువు వంటి సమస్యలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.నేత్రాలపై నిరక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు నేత్ర పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగాఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలమూరులో "బీసీల రణభేరి" బహిరంగ సభ

● రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తాం ● బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాచాల

వనపర్తి, నవంబరు 13 ప్రభాతవార్త: బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 23న పాలమూరు జిల్లా కేంద్రంలో బీసీల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా.రాచాల యుగంధర్‌గౌడ్ వెల్లడించారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బిల్లును వచ్చే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు. బీసీప్రధానిగా ఉండిబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని, బీసీల సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని, ఇది బీసీలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్ర అని మండిపడ్డారు. నామినేటెడ్ పదవులను జనాభా ప్రాతిపదికన బీసీలకు కేటాయించాలని, పాలమూరు జిల్లాకు పండుగ సాయన్న పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. వేలాది మందితో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివిగౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవరశివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, ఆస్కని రమేష్, కురుమూర్తి, హరీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేయాలి

ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్

మాట్లాడుతున్న ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్

నారాయణ పేట, నవంబరు 13 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లా కేంద్రంలో మైనార్టీ గురుకుల కళాశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా మహబూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ గురుకులాలలో టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగాల నియామకాల్లో ఏజెన్సీ వ్యవస్థను ప్రవేశపెట్టి అనేక అక్రమాలు జరిగాయని ప్రస్తుత ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దు చేసి కార్పొరేషన్ ద్వారా నియామకాలు చేపట్టాలని తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాపాలను ప్రస్తుత ప్రభుత్వం భరించాల్సిన అవసరం లేదన్నారు ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నియామక పరీక్షల్లో 20 మార్కుల వెయిటేజీ ఇవ్వాలని ఆయన సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో చెల్లించడం లేదని ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎం.డి రషీద్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఖలీల్, ప్రిన్సిపల్ జగదీశ్వర్ రెడ్డి, సంఘ నాయకులు అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ అలీమ్, ఖదీర్, ఖాజిన్, హుస్సేన్, శివకుమార్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలి

దామరగిద్ద, నవంబరు 13 ప్రభాతవార్త : ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి పరిశీలనలో భాగంగా దామరగిద్ద మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల నర్సాపూర్‌ను గురువారం ఎంఈఓ కృష్ణారెడ్డి సందర్శించడం జరిగింది. ప్రార్థన సమయంలో 1 వ తరగతి చదువుతున్న అన్వేష్ ప్రతిజ్ఞ చాలా స్పష్టంగా, ధైర్యంగా చెప్పి అబ్బురపరిచారు. తదనంతరం ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజన తయారీ, బియ్యం నాణ్యత పరిశీలించడం జరిగింది.విద్యార్థుల హాజరు 100 శాతం ఉండాలని, తరగతికి తగిన సామర్థ్యాలు సాధించాలని ఎంఈఓ కృష్ణారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నూర్యా నాయక్, ఉపాధ్యాయులు హైమవతి, రాములు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

దామరగిద్ద, నవంబరు13 ప్రభాతవార్త: దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 80 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీ పట్టాలను ఆయా గ్రామాల లబ్ధి దారులకు మండల నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, తహసిల్దార్ తిరుపతయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీకే వెంకటప్ప, కాంగ్రెస్ నాయకులు కాజామియా, మోహన్, తులసి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

దామరగిద్ద, నవంబరు13 ప్రభాతవార్త: దామరగిద్ద మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప ప్రారంభించారు. సందర్భంగా ఈదప్ప మాట్లాడుతూ రైతులు దళారుల దగ్గరికి పోయి మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లను అమ్మి బోనస్ పొందాలని కోరారు.వ్యవసాయ విస్తరణ అధికారిగోపాల్, సెంటర్ఇంఛార్జి రఘురెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో విద్యుత్ అధికారుల బస్తీబాట

-విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారుల యత్నాలు

భూత్పూర్,నవంబర్ 13,ప్రభాతవార్త: పట్టణాలలో విద్యుత్ విషయంలో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బంధులు అవగాహన చేసుకుని వాటిని పరిష్కరించే దిశగా జిల్లా విద్యుత్ ఉన్నతాధికారుల బృందం సంబంధిత విద్యుత్ అధికారులతో కలసి బస్తీబాట పేరిట విస్తృత పర్యటనలు చేస్తున్నారు.ఇందులో భాగంగానే గురువారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు,ఐదు,తొమ్మిదో వార్డులలో విద్యుత్ అధికారులు వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యల్ని అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ)రమేష్, డివిజనల్ ఎలక్ట్రికల్ఇంజనీర్(డీఈఈ) చంద్రమౌళి,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్(ఏడీఈ)చంద్రశేఖర్‌తో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్ నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య,భూత్పూర్ విద్యుత్ ఏఈ మధ్యాసల్, లైన్‌మెన్ రవీందర్‌బాబు,అసిస్టెంట్ లైన్‌మెన్ లక్ష్మికాంత్‌రెడ్డి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు దేవరకద్ర ఎమ్మెల్యే రాక

దేవరకద్ర, నవంబరు13 ప్రభాతవార్త: దేవరకద్ర మండల కేంద్రంలో నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రానున్నారని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం 10: 30 గంటలకు మున్సిపాలిటీ కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల

ఊట్కూర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

పిహెచ్‌సి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

ఊట్కూర్, నవంబరు 13 ప్రభాతవార్త : ఊట్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సిబ్బంది హాజరు, విధుల నిర్వాహణ, రోగుల సేవల పరిస్థితిపై వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సెప్టెంబర్ నెలలో 9, అక్టోబర్ నెలలో 6 ప్రసవాలు జరిగాయని వైద్య సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. మందుల సరఫరా, టీబీ పరీక్షలు, సబ్‌సెంటర్ల నిర్వహణపై కలెక్టర్ వివరాలు కోరారు.ఈ సందర్భంగా ప్రసవాల గదికి తలుపు లేకపోవడాన్ని గమనించిన ఆమె వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో అజాగ్రత్త, అలసత్వం సహించేది లేదు. రోగుల భద్రత ప్రథమ కర్తవ్యం" అని కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. తరువాత శిథిలావస్థలో ఉన్న పాత పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, భవనం నాణ్యతను ఆర్‌అండ్‌బీ, పంచాయతీ శాఖ అధికారులతో ధృవీకరించి, ఆ భవనాన్ని కూల్చివేయాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచంద్రనాయక్, తహసీల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్‌కుమార్, ఎంపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆధ్వర్యంలో విస్తృత నాకాబంది

నారాయణ పేట, నవంబరు13 ప్రభాతవార్త: నారాయణ పేట జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పేట జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆధ్వర్యంలో కృష్ణ బోర్డర్ చెక్‌పోస్ట్ వద్ద విస్తృత నాకాబంది నిర్వహించారు. రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 3.30 వరకు కొనసాగిన తనిఖీల్లో ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్సైలు,65 మంది సిబ్బంది, పోలీసు జాగిలాలు పాల్గొన్నారు. మొత్తం 367 వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో రెండు వరి ధాన్య లారీలు ఒక ఇసుక లారీ, 200 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. సరిహద్దు ప్రాంతాల ద్వారా డ్రగ్స్,గంజాయి గుట్కా, అక్రమ మద్యం,పిడిఎస్ రైస్ వంటి వస్తువుల రవాణా అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. రాత్రి వేళల్లో దొంగతనాలు చట్ట విరుద్ధ కార్యకలాపాలపై నిరంతర పహారా కొనసాగుతున్నదన్నారు. అక్రమ రవాణా లేదా చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి.రియాజ్ హూల్‌హాక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు రామ్‌లాల్ రాజేందర్‌రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

ధన్వాడ, నవంబరు 13 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను గురువారం ధన్వాడ మండలంలోని కిష్టాపూర్, మందిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు తమ వరి ధాన్యాన్ని సమీప కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించాల్సిందిగా సూచించారు. కేంద్రాలలో తూకాలు సక్రమంగా జరుగుతున్నాయా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలను ఆయన ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సింధుజ, డీటీ కళప్ప తదితర అధికారులు పాల్గొన్నారు.

అంబులెన్సులో సాధారణ కాన్పు.. మగ శిశువుకు జననం

లింగాల, నవంబరు 13 ప్రభాతవార్త: అంబులెన్సులో కోమటికుంట గ్రామానికి చెందిన రేణుక మూడవ కాన్పు మగ శిశువుకు జన్మనిచ్చింది. గురువారం లింగాల మండల పరిధిలోని కోమటి కుంట గ్రామానికి చెందిన రేణుకకు రెండుగంటల సమయంలో పురిటి నొప్పులు అధికంగా రావడంతో 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చారు.వెంటనే స్పందించిన సిబ్బంది కేసు తీసుకొని వెళ్తున్న క్రమంలో కొల్లాపూర్ చౌరస్తాలో నొప్పులు అధికంగా రావడం,మూడవ కాన్పు కావడంతో 108 సిబ్బంది అంబులెన్సు లోనే సాధారణకాన్పు చేశారు.మగ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారు. తల్లిదండ్రులు 108సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. అంబులెన్సు సిబ్బంది, టెక్నిషియన్ వెంకటేష్, పైలట్‌కిరణ్‌కి అచ్చంపేట పీఎం శ్రీకాంత్, ఈఎంఈ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న పిఆర్వో

వనపర్తి, నవంబరు 13 ప్రభాతవార్త: హైదరాబాదులోని పేట్లబుర్జ్ సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో మూడు రోజులపాటు జరిగిన పీఆర్వోల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి, శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. వనపర్తి జిల్లా పీఆర్వో ఎస్.రాజ గౌడ్ అద్భుత ప్రతిభ కనబర్చినందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నందున గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిఆర్వో రాజాగౌడ్ ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పీఆర్వో ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలు కావాలి. ప్రతి సంఘటనలో పోలీసుశాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం మీ ముఖ్యమైన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందని ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకం అని ఎస్పీ అన్నారు.

జాతర సమీక్షా సమావేశంకు ఆహ్వానించక పోవడంపై

ఆలయ ఈవోపై ప్రతిపక్ష నాయకుల మండిపాటు

మక్తల్ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీపడమటి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం నాడు స్థానిక శ్రీ పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులను ఆహ్వానించకపోవడం పట్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతులు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖకు సంబంధించిన ఈవో గుడి దగ్గర రాజకీయం చేయకుండా పట్టణంలోని అన్నిరాజకీయ పార్టీల ముఖ్య నాయకులను, ప్రజాసంఘాల నాయకులను, స్వచ్ఛంద సంస్థ నాయకులను ఆహ్వానించడం ఎన్నో సంవత్సరాలు ఆనవాయితీగా ఉందని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఈఓ ఈ విషయాన్ని తెలుసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈఓ,ధర్మకర్తలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందరిని గౌరవించే సాంప్రదాయాన్ని కొనసాగించాల్సిందిగా కోరారు.

మనసెరిగి మసులుకుందాం..
పిల్లలతో రోజూ కాసేపైనా గడుపుదాం!

■ తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్

ఊట్కూర్, నవంబరు13 ప్రభాతవార్త : బాలల దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ప్రతిరోజూ కనీసం కొంతసమయం గడపాలని, నిరక్ష్యం చేస్తే విపరీత పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు.స్కూల్లో టీచర్ చెప్పిన పాఠం గురించైనా, ఫ్రెండ్ పెన్సిల్ కొట్టేసిన విషయమై అయినా, బర్త్ డే ఇచ్చిన చాక్లెట్ గురించైనా పిల్లలు ఇంటికి వచ్చాక అమ్మా నాన్నలతో పంచుకోవాలని ఆరాటపడుతుంటారని ఆయన చెప్పారు. అయితే, చాలామంది తల్లిదండ్రులు వారిమాట పట్టించుకోకపోవడం వల్ల పిల్లల్లో నిరాశ పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వగానే మార్కులు తక్కువ వచ్చాయంటూ గర్జించడం, లేదా ఆడుతూ పడిపోయినప్పుడు తిట్టడం ఇవన్నీ పసి హృదయాలను గాయపరుస్తాయి," అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడే సమయం కేటాయించి, వారు చెప్పేది శ్రద్ధగా వినడం ద్వారా వారి మనస్సులో నమ్మకాన్ని పెంచాలని సూచించారు.అదే విధంగా, స్మార్ట్‌ఫోన్ నుండి పిల్లలను దూరంగా ఉంచి, ఆడుకునే వాతావరణం కల్పించాలని సూచించారు. కొంతమంది కుటుంబాలు పిల్లల చదువు, హోంవర్క్ మాత్రమే పట్టించుకుంటున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు.చదువు ముఖ్యమే, కానీ ఆటలూ అంతే ముఖ్యం. పిల్లల బాల్యం అనేది సహజంగా నేర్చుకునే సమయం. ఎప్పుడూ గెలవాలని కాకుండా, ఓడిపోవడం కూడా సహజమని చెప్పాలి," అని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ప్రేమ పేరుతో ప్రతిసమస్యను తామే పరిష్కరించడం వల్ల పిల్లలు స్వయంగా సమస్యలను ఎదుర్కొనే శక్తిని కోల్పోతున్నారని హెచ్చరించారు. వారికి స్వతంత్రంగా ఆలోచించే, నేర్చుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చివరగా, నేటి బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

" యెన్నం" మరో ముందడుగు

- కేసీఆర్ కిట్ స్థానంలో వైఎస్సార్ హెల్త్ కిట్
- సొంత నిధులతో కార్యక్రమానికి శ్రీకారం
- నేడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభోత్సవం
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా లోకం

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్13,ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే విద్యారంగం పూర్తి స్థాయిలో పర్యవేక్షణతోపాటు తన సొంత నిధులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పదో తరగతి విద్యార్థులకు, వీఆర్‌వో, వీఆర్ఏ, గ్రూప్స్, పంచాయతీ కార్యదర్శి పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా మెటిరీయల్ పంపిణీలాంటి కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే యెన్నం మరో అడుగు ముందుకేసి మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టారు. అదే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి (వైఎస్సార్) హెల్త్ కిట్.గర్భిణులు ప్రసవం అనంతరం బిడ్డకు కావాల్సిన వస్తువులతో కూడిన ఒకప్రత్యేక కిట్‌తన సొంత నిధులతో అందజేయనున్నారు. ఎమ్మెల్యే యెన్నం నిర్ణయాన్ని మహిళా లోకం హర్షిస్తున్నది.

ఆరోగ్యం తెలంగాణవైపు..

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసే మహిళలకు వైఎస్సార్ హెల్త్ కిట్‌ను అందజేస్తామని ఇప్పటికే మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో శుక్రవారం కార్యక్రమానికి శ్రీకారంచుట్టనున్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం కొన్ని రకాల వస్తువులను ఉచితంగా అందజేయనున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రసవాలను ప్రభుత్వ దవాఖానల వైపు మళ్లించేందుకు సర్కార్‌కట్టుబడి ఉందని చెబుతూనే ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు ప్రోత్సహించేందుకు యెన్నం నేడు వైఎస్ఆర్ కిట్ ప్రారంభించనున్నారు. నవంబర్ 14వ తేదీ నుండి ప్రభుత్వ దవాఖానలో ప్రసవం అయ్యే తల్లులకు వైఎస్సార్ కిట్ అందజేస్తామని స్పష్టం చేశారు. ఆ కిట్‌లో శిశువుకు అవసరమైన పౌడర్,దుస్తులు,నూనె,దుప్పటి, దోమతెర, సుబ్బులు , ఆయిల్స్, బాడీలోషన్ ఉంటాయని తెలిపారు.

నేడు శ్రీకారం..

వైఎస్సార్ హెల్త్ కిట్ కారక్రమాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తనసొంత నిధులతో నేడు ప్రారంభించనున్నారు. ఈమేరకు మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానలో ఉదయం 11 గంటలకు శ్రీకారం చుట్టనున్నారు. గురువారం ఆశలకు చీరలు పంపిణీ కార్యక్రమంలో ఇదే విషయాన్ని మీడియాకు తెలిపిన ఒక్క రోజులోనే కార్యక్రమం అమలుకు అడుగులువేయడం వెనక ఆయన నియోజకవర్గం అభివృద్ధిపై ఉన్నచిత్తశుద్ధికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నిత్యంనియోజకవర్గం అభివృద్ధి కేంద్రం రాష్ట్రంతో సమన్వయంతో నిధులు తీసుకురావడంతో ఎమ్మెల్యే రాష్ట్రంలోనే నెంబర్ స్థానంలో నిలిచాడని చెప్పడానికి ఇటీవల విడుదలైన యూఐడీఎఫ్ నిధులే అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.ఏదైనా కార్యక్రమం తలపెడితే అంది పూర్తి చేసేవరకు నిరంతరం శ్రమిస్తూనే ఉండడం యెన్నం ప్రత్యేకత. అందుకే రాష్ట్రంలోనే అన్ని మున్సిపాలిటీల కంటే ఎక్కు వడ నిధులు తేవడంతో సక్సెస్ అయ్యాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా విద్యానిధి పథకం ప్రారంభించి పాలనలో తనదైన మార్క్ చూయించిన ఎమ్మెల్యే యెన్నం మరో అడుగు ముందుకేసి వైఎస్సార్ హెల్త్ కిట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా మరోసారి అందరి మాపును ఆకర్శించారు.

ఎమ్మెల్యే యెన్నం ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు

1. విద్యా నిధి (పాఠశాల విద్యార్థులకు డిజిటల్ కాంటెంట్, స్టడీ మెటీరియల్ శతశాతం కార్యక్రమం)
2. ఆరోగ్య నిధి
3. సీనియర్ సిటిజెన్ల సంక్షేమం
4. కళలు
5. మహిళా సాధికారత. (కుట్టు,మగ్గం వర్క్, బ్యూటీషియన్)
6. ఇంజనీరింగ్ కామ మెడికల్ ఎంట్రన్స్‌లకు ఉచిత శిక్షణ (పయనీర్)
7. నిరుద్యోగ యువతి, యువకులకు పోటీ పరీక్షలకు శిక్షణ
8. గ్రీన్ వారియర్స్
9. ఆరోగ్య పరిరక్షణపై 9 రంగాలలో పాలమూరును ముందంజలో ఉంచాలనే ఉద్దేశంతో మహబూబ్‌నగర్ ఫస్ట్ అనే నినాదాన్ని ఎమ్మెల్యే తీసుకొచ్చారు.

తల్లీబిడ్డా క్షేమంగా ఉండాలనే.. చాలా వరకు పేదలు ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవం చేసుకుంటారు.

జాతర బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

■ 150 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేయండి : మంత్రి వాకిటి శ్రీహరి

బ్రహ్మోత్సవాల గోడపత్రిక విడుదల చేస్తున్న మంత్రి

మక్తల్, నవంబరు 13 ప్రభాతవార్త : మక్తల్ పట్టణంలో డిసెంబర్ 2న జరగనున్న శ్రీపడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివిధ శాఖల అధికారులు చేపట్టాల్సిన పనుల గురించివివరించడంతో పాటు అధికారుల నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. అన్ని శాఖల అధికారులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు భాగస్వాములై సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని గత ఏడాది కొత్త ఒరవడితో పట్టణ ప్రధాన రోడ్లపై స్వాగత తోరణాలు లైటింగ్ తో ఏర్పాటు చేసి ప్రత్యేక ఆకర్షణగా చేపట్టడం జరిగిందన్నారు.భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు గాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు పట్టణ ప్రజలపై ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. కొన్ని దశాబ్దాలుగా పాడుబడిన కోనేరును ఈ ఏడాది పునరుద్ధరించడం జరిగిందని ఈ కోనేరును నవంబర్ 30 న ప్రారంభించి కోనేరులో సద్భక్తులు స్నానమాచరించి స్వామిని దర్శించుకునేందుకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు.కోనేరు సుందరీకరణ పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులంతా బ్రహ్మోత్సవాలసందర్భంలో అందుబాటులోఉండి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో ఆలయ వంశపారంపర్యధర్మకర్త పి.ప్రాదేశాచారి, ఆలయ ఈవో కవిత, మాజీ ఎంపీపీ అధ్యక్షులు కొండయ్య, గడ్డంపల్లి హనుమంతు, మాజీ జడ్పిటీసీ జి .లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, నాయకులు కట్టా సురేష్ కుమార్, గాయత్రి అనిల్ కుమార్, బోయ రవికుమార్, కావలి తాయప్ప, బోయ నరసింహ, పూజ శివరాజ్, తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్,మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు వివిధ శాఖల అధికారులు తదితరులుపాల్గొన్నారు. మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి వాకిటి శ్రీహరి మొక్కలు చెల్లించుకున్నారు. అంతకుముందు నూతన హాస్పిటల్ నిర్మాణం పనులకు దగ్గరికి వెళ్లి 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఈ రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ఆయన అధికారులు కాంట్రాక్టర్లను ఆదేశించారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

■ 190 పీపీసీల ద్వారా కొనుగోళ్లకు ఏర్పాట్లు

■ రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

■ పౌరసరఫరా అధికారులతో వెబెక్స్ సమావేశం

వెబెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్‌నాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 13,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోళ్లలో నిరక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. ఖరీఫ్ 2025-26 వరి కొనుగోళ్లపై గురువారం కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్ నుంచి డి.ఆర్.డి. ఏ ఏ.పి. ఎం లు ,సి.సి.లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో మొత్తం190 పీపీసీల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.పీపీసీల ప్రధానఉద్దేశ్యం రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం కనిపిస్తే, సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, మానిటరింగ్ అధికారులు పై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు తీసుకురాగానే, వారి వివరాలు వెంటనే ఓ.పి.ఎం.ఎస్ వ్యవస్థలో నమోదు చేయాలన సమాచారం గౌరవ ముఖ్యమంత్రి డ్యాష్‌బోర్డ్‌లో ప్రత్యక్షంగా కనిపిస్తుందని తెలిపారు. తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు పంపించాలని, అలాగే దానికి సంబంధించిన కొనుగోలు పత్రాన్ని సంబంధిత రైతుకు ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా, ఆ రోజున కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను అదే రోజున ఓ.పి.లో నమోదు చేసి, బిల్లులను పౌర సరఫరాల సంస్థ డి.ఎం కార్యాల యానికి పంపితే, రైతుల కు మద్దతు ధర చెల్లింపులువారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని మానిటరింగ్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్‌లు ఎవరైనా మోసం లేదా అవకతవకలకు పాల్పడితే, వారిని సస్పెండ్ చేయడమే కాకుండా ఆ కేంద్రాలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని ఆయన స్పష్టం చేశారు.బుధవారం నుండి జిల్లాలో ఇప్పటివరకు 347.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా కేంద్రాలలో వచ్చే 2-3 రోజుల్లో కొనుగోళ్ళు ప్రారంభం కానున్నట్లు తెలిపారు క్షేత్ర స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోలు సమయంలో తలెత్తే అవరోధాలు, ఇబ్బందులను అధిగమిస్తూ, ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సంబంధిత ఇతర సమస్యలు ఉంటే పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని సూచించారు. సమావేశం లో డి.ఆర్.డి. ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డీసీసీ కార్యాలయంలో చిల్డ్రన్స్ డే వేడుకలు

మహబూబ్‌నగర్ , నవంబర్ 13, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో జవహర్ లాల్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జేబీఎం జిల్లా అధ్యక్షులు ఎన్.సుదర్శన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ థావర్, డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జేబీఎం రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి, స్థానిక నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. చిన్నారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో పాటలు, ఉపన్యాసం, క్విజ్ పోటీలతో పాటు నృత్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో దాదాపు 300 మంది చిన్నారులు పాల్గొంటారని, అందరికి ప్రోత్సాహకంగా బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

లింగాల, నవంబరు13 ప్రభాతవార్త: లింగాల మండల కేంద్రంలోని శ్రీ అభినవ వీరమణికంఠ ఆలయంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం గురువారం అయ్యప్ప గురుస్వాములు రమణ,రామచంద్రయ్య, గొపినాయక్, శ్రీనివాసులు, రాంమోహన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, లింగాల మాజీ జడ్పిటిసి మాకం తిరుపతయ్య పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప శరగోసతో మార్మోగింది. ఆలయంలో భక్తులకు బొమ్ము రాజు దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఆలయంలో అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీఆర్‌వో శ్రీనివాసులుకు ప్రశంసాపత్రం

- అందజేసిన డీజీపీ శివధర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, నవంబర్13, ప్రభాతవార్త: పీఆర్‌వో శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన మహబూబ్‌నగర్ పీఆర్‌వో జిల్లా ఎస్.శ్రీనివాసులకు రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. 'హైదరాబాద్‌లోని పెట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (సీపీటీసీ)లో మూడు రోజుల పాటు రాష్ట్ర పోలీస్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లకునిర్వహించిన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసనట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ప్రధాన అతిథిగా ముగింపు సందర్భంగా శిక్